# చౌటుప్పల్ లో కండర క్షీణత బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ




చౌటుప్పల్, జనవరి 16,( సిఎన్ఎస్ఐ):చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి ఫంక్షన్ హాల్లో భారత అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో పలు మండలాల్లో ఉన్న కండర క్షీణత బాధితులకు దాదాపు 30 వేల రూపాయల విలువచేసే నిత్యావసర సరుకుల కిట్లను 45 మందికి పంపిణీ చేయడం జరిగింది. అభ్యుదయ సేవా సమితి ఉపాధ్యక్షురాలు సత్యహవీల మాట్లాడుతూ ఇంతటి తీవ్రమైన వైకల్యం చూస్తుంటే చాలా బాధగా ఉందని, ఇలాంటి వారి కోసం సమాజంలో ప్రతి ఒక్కరు తన వంతు సహకారం అందించాలని అన్నారు. వీరికి ఎంత సేవ చేసినా తక్కువే అన్నారు. ముందు భవిష్యత్తులో మా సంస్థ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సివియర్ డిసబిలిటి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కత్తుల బాలకృష్ణ వారి యొక్క స్థితిగతులను గురించి వివరించారు, ఇంకా మాపై దయవుంచి ఆపన్న హస్తం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ ఎండి రహీం, టిఆర్ఎస్ నాయకులు తాడూరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకుల అందజేత



దివ్యాంగులతో మాట్లాడుతున్న కలెక్టర్, ట్రైనీ కలెక్టర్

చౌటుప్పల్ : కండర క్షీణిత దివ్యాంగులకు బాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిత్యావసర సరుకులు అందజేశారు. పట్టణ కేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి షాదీఖానా భవనంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 45 మందికి రూ. 30వేల విలువైన సరుకులను సంస్థ వైస్ చైర్మన్ సత్యావేలా పంపిణీ చేశారు. పంపిణీ శిబిరాన్ని కలెక్టర్ అనితారామచంద్రన్, ట్రైనీ కలెక్టర్ గరిమాఅగర్వాల్, ఆర్డీఓ సాల్వేరు సూరజ్‌కుమార్‌లు సందర్శించారు. దివ్యాంగులతో మాట్లాడారు. కార్యక్రమంలో బాలకృష్ణ, రహీం, పరమేశ్ ఉన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Sun, 17 January 2021
https://epaper.sakshi.com/c/57786320

# నిత్యావసర సరుకులు అందజేత




నిత్యావసర సరుకులను అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

**చౌటుప్పల్, కిరణాలు:** కండరాల క్షీణతతో బాధపడుతున్న 45 మంది బాధితులకు శనివారం బాస్-ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు సత్యహవతి, చంద్రపాల్ మాట్లాడుతూ భయంకరమైన కండాల క్షీణత వ్యాధితో బాధపడుతున్న బాధితులను ప్రతి ఒకరు తమకు తోచిన సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కదలలేని స్థితిలో ఉన్నప్పటికి తమ ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండ జీవితాన్ని ఒక సవాలుగా స్వీకరించి ముందుకు సాగుతున్న దివ్యాంగులను ఆమె అభినందించారు. వీరి కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీవియర్ డిసెబిలిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కత్తుల బాలకృష్ణ, దివ్యాంగులు, షాదీఖానా చైర్మన్ రహీం, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ




చౌటుప్పల్,జనవరి 16,(సిఎన్ఎస్ఐ): చౌటుప్పల్ మండలం ,పెద్ద కొండూరు గ్రామం ఇటుకల బట్టి లో పనిచేసే 14 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం లో పిల్లలకు కో వీడ్-19 సందర్భంగా నిత్యావసర సరుకులను భారత అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో గుంటూరు వారి సౌజన్యంతో చీఫ్ కోఆర్డినేటర్ జోసెఫ్ ఆంటోని సౌజన్యంతో ఇటుక బట్టీల కుటుంబాలకు మరియు గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు ఈ సంస్థ సహాయం చేయడం జరిగింది. సంస్థ ఉపాధ్యక్షురాలు డాక్టర్ సత్యహవీల మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుక్క చంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకోవటం భగవంతుని సేవతో సమానం

## బాస్ సంస్థ చైర్మన్ చుక్క జోసెఫ్ ఆంటోని




గుంటూరు, ఫిబ్రవరి23; కాకతీయ–: దీన జనులను ఆదుకోవటం భగవంతుని కృప అని అన్ని మత గ్రంథాలు సెలవిస్తున్నాయని.., భారత్ అభ్యుదయ సేవా సంస్థ (బాస్) ఆధ్వర్యంలో గత సంవత్సర కాలంగా కరోనా పీడితుల తో పాటు గుంటూరు జిల్లాలోని 10 మండలాల్లో ఏడు వేల మంది కి పైగా పేదలకు 10 లక్షల రూపాయలు విలువచేసే నిత్యావసరాలు అందజేయడంతో పాటు దుప్పట్లు వస్త్రాలు రగ్గులు అందించినట్లు ఆ సంస్థ చైర్మన్ చుక్క జోసఫ్ ఆంటోని పేర్కొన్నారుమంగళవారం స్థానిక లింగారావుపాలెం అల్లూరి సీతారామరాజు నగర్ లోని 150 నిరుపేద కుటుంబాలకు లక్ష రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులు దుప్పట్లు తో పాటు మెడికల్ కిట్స్ బలం మందులు పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికివాడల్లోని గా ప్రజలు ఆరోగ్య సంరక్షణలో భాగంగా పరిశుభ్రమైన మంచి నీరు తాగాలని ఆహార పదార్థాలు దోమలు, ఈగలు వాలకుండా మూతలు పెట్టుకోవాలని, మురికినీరు పరిసర ప్రాంతాలలో ఉండకుండా చూసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో బాస్ సంస్థ ప్రతినిధి చుక్క చంద్రపాల్, నాగార్జున, ఈ సం హర్ష అభిషేక్ మహీం, ఎర్రం, బాస్ ఉపాధ్యాయులు జేమ్స్, గాలయ్య వసుంధర, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు

# పేదలను ఆదుకోవడం సామాజిక బాధ్యత

గోరంట్ల, న్యూస్‌టుడే: దీనులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి సేవలు అందించాలని భారత అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు చుక్కా జోసఫ్ ఆంటోని పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలంలోని లింగారావుపాలెం అల్లూరి సీతారామరాజు నగర్‌లోని 150 మంది నిరుపేద కుటుంబాలకు రూ.లక్ష విలువ చేసే నిత్యావసర సరకులు, దుప్పట్లతో పాటు మెడికిల్ కిట్లను మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఏడాదిగా కరోనా బాధితులతో పాటు జిల్లాలోని 10 మండలాల్లో ఏడు వేల మంది పేదలకు రూ.10 లక్షల విలువ చేసే నిత్యావసరాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చుక్క చంద్రపాల్, నాగార్జున, హర్ష, అభిషేక్, మహీం, బాస్, ఉపాధ్యాయులు జేమ్స్, గాలయ్య, వసుంధర, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు నిత్యావసర సరకులు, దుప్పట్లు, మెడికల్ కిట్లను పంపిణీ చేస్తున్న సంస్థ నిర్వాహకులు

# పేదలను ఆదుకోవటం

# భగవంతుని కృప



**– బాస్ సంస్థ చైర్మన్ చుక్క జోసెఫ్ ఆంటోని**

**గుంటూరు, ఫిబ్రవరి 24(ఆంధ్రపత్రిక):** దీన జనులను ఆదుకోవటం భగవంతుని కృప అని అన్ని మత గ్రంథాలు సెలవి స్తున్నాయని భారత్ అభ్యుదయ సేవా సంస్థ (బాస్) ఆధ్వర్యంలో గత సంవత్సర కాల ంగా కరోనా పీడితుల తో పాటు గుంటూరు జిల్లాలోని 10 మండలాల్లో ఏడు వేల మంది కి పైగా పేదలకు 10 లక్షల రూపాయలు విలువచేసే నిత్యావసరాలు అందజేయడంతో పాటు దుప్పట్లు వస్త్రాలు రగ్గులు అందిం చినట్లు ఆ సంస్థ చైర్మన్ చుక్క జోసఫ్ ఆం టోని పేర్కొన్నారు. స్థానిక లింగారా వుపా లెం అల్లూరి సీతారామరాజు నగర్ లోని 150 నిరుపేద కుటుంబాలకు లక్ష రూపా యలు విలువ చేసే నిత్యవసర సరు కులు దుప్పట్లు తో పాటు మెడికల్ కిట్స్ బలం మందులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి వాడల్లోని ప్రజలు ఆరోగ్య సంరక్షణలో భాగంగా పరిశుభ్రమైన మంచి నీరు తాగా లని ఆహార పదార్థాలు దోమలు, ఈగలు వాలకుండా మూతలు పెట్టుకోవాలని, మురికినీరు పరిసర ప్రాంతాలలో ఉండ కుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ సంస్థ ప్రతినిధి చుక్క చంద్రపాల్, నాగార్జున, ఈ సం హర్ష, అభిషేక్ మహీం, ఎర్రం, బాస్ ఉపా ధ్యాయులు జేమ్స్, గాలయ్య వసుంధర, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బడుగులకు కొండంత అండగా

# బాస్ సేవలు

గుంటూరు కల్చరల్, నవంబర్ 11, ప్రభాతవార్త : గత 7నెలలుగా గుంటూరు నగరంతోపాటు రూరల్ మండలంలోని వివిధ గ్రామాల్లోబాస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా వదివేల పేద బడుగు బలహీనవర్గాల కుటుంబాలకు బియ్యం,కందిపప్పు,నూనెలు,ఇతర నిత్యావసరాలు




అందించినట్లు భారత అభ్యుదయ సేవా సమితి (బాస్) చీఫ్ కో-ఆర్డినేటర్ చుక్కా జోసఫ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక నగరంపాలెం హయ్యర్‌హాల్ కాంపౌండు నందు గల ప్రజాసేవా సంస్థ కార్యాలయం వద్ద వందమంది నిరుపేదలకు బియ్యం,ఇతర నిత్యాసరాలతోపాటు హెచ్ఐవి బాధితులకు మందులు,పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా మాటా ్లడుతూ తమ సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలు నిర్వహించడంతోపాటు వికలాంగులకు,వృద్ధులకు,నిరాశ్రయులైన పేదలకు,గత ఏడు నెలలుగా ఇతోధికంగా సాయం అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో బాస్ సంస్థ ప్రతినిధి చుక్క మధుసూదనరావు,ప్రజా సేవా సంస్థ డైరెక్టర్ గేరా సువర్ణరాజు,ఆంటోని,జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగులకు కొండంత అండగా బాస్ స్వచ్ఛంద సంస్థ సేవలు

**గుంటూరు ఈస్ట్, నవంబర్ 11 (ప్రభన్యూస్) :** గత 7 నెలలుగా గుంటూరు నగరంతోపాటు రూరల్ మండలంలోని వివిధ గ్రామాలలో బాస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పదివేల పేద బడుగు బలహీనవర్గాల కుటుంబాలకు బియ్యం, కందిపప్పు, నూనెలు, ఇతర నిత్యావసరాలు అందించినట్లు భారత అభ్యుదయ సేవా సమితి (బాస్) చీఫ్ కోఆర్డినేటర్ చుక్క జోసెఫ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక నగరంపాలెం హాయ్యార్ హాల్ కాంపౌండు నందు గల ప్రజా సేవా సంస్థ కార్యాలయం వద్ద వందమంది నిరుపేదలకు బియ్యం ఇతర నిత్యావసరాల తో పాటు హెచ్ఐవి బాధితులకు మందులు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలు నిర్వహించడంతో పాటు వికలాంగులకు, వృద్ధులకు, నిరాశ్రయులైన, పేదలకు, గత ఏడు నెలలుగా ఇతోధికంగా సాయం అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బాస్ సంస్థ ప్రతినిధి చుక్క మధుసూదనరావు, ప్రజా సేవా సంస్థ డైరెక్టర్ గేరా సువర్ణరాజు, ఆంటోని, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Thu, 12 November 2020
https://epaper.prabhanews.com/c/56317747